# The Word of Truth

# సత్యవాక్యము

క్రైస్తవ తెలుగు మాస పత్రిక

# రేడియో శ్రీలంక ద్వారా క్రీస్తు సంఘముల సువార్త ప్రసారములు

తెలుగు — సత్యవాణి

ఆదివారము నుండి శనివారము వరకు మధ్యాహ్నం 2-30 గం॥లకు

హిందీ — సత్యసుసమాచార్

| | |
|---|---|
| మంగళవారము<br>గురువారము<br>శుక్రవారము | 9-00 to 9-15 p. m. |
| శనివారము | — 9-45 to 10-00 p. m. |

ఇంగ్లీషు — The Voice of Truth

ఆదివారము —10-15 to 10-30 p. m.

మంగళవారము — 9-30 to 9-45 p. m.

తమిళం — The Way of Truth

మంగళవారము — 5-30 to 5-45 p. m.

గురువారము — 6-45 to 7-00 p. m.

శుక్రవారము — 6-45 to 7-00 p. m.

మలయాళం — The Voice of Truth

మంగళవారము — 3-45 to 4-00 p. m.

శుక్రవారము — 3-45 to 4-00 p. m.

---

ఈ కార్యక్రమములను అందరు వినండి. అందరికీ వినిపించండి.

తెలుగు, ఇంగ్లీషు భాషలలో లభ్యమగు ఉచిత బైబిలు కరస్పాండెన్సు కోర్సు కొరకు ఈ దిగువ చిరునామాకు వ్రాయండి.

**SATYAVANI**

P. O. Box 80, KAKINADA-533 001

# సత్యవాక్కు

## క్రైస్తవ మాసపత్రిక

**P. O. Box. 80, KAKINADA-533 001.**

*Editor* — J. C. CHOATE

*Managing Editor* — JOSHUA GOOTAM

Pleading for restoration of pure New Testament Christianity

సంచిక **7** ఫిబ్రవరి **1981** సంపుటి **1**

## సంపాదకీయము

## బాప్తిస్మము ఎందుకు పొందవలెను?

### ( Why be Baptized ? ) .

బాప్తిస్మము బైబిలు అంశమై యున్నది. క్రొత్త నిబంధన అంతటిలోను దానిని గూర్చి చెప్పబడి యున్నది; అది నీటి సమాధి యని, నీటిలో ముంచబడుట యని నిర్వచింప బడినది (అపో. కా. 8:36-39). అది తండ్రి యొక్కయు, కుమారుని యొక్కయు, పరిశుద్ధాత్మని యొక్కయు నామమున జరిగించబడవలెనని క్రీస్తు చెప్పెను. లేఖనములు దీనిని బోధించుచున్నను బాప్తిస్మము ప్రాముఖ్యము కాదనియు, రక్షణ నొందుటకు దాని అవసరము లేదనియు చాలమంది నమ్ముదురు. ఈ అంశమును ఎత్తిన మనుష్యులలో అనేక ప్రశ్నలను వారు వేయుదురు. ఒకడు బాప్తిస్మము పొందవలెనా? అట్లయితే ఎందుకు పొందవలెను? అని అడుగువారున్నారు.

ఒకడు బాప్తిస్మము నెందుకు పొందవలెనో ఈ వ్యాసములో లేఖన
ములలో నుండి జవాబు నిచ్చుటకు ప్రయత్నము చేయుదము.

1. బాప్తిస్మమును ప్రభువే ఆజ్ఞాపించెను గనుక ఒకడు బాప్తి
స్మము పొందవలెను. సర్వలోకమునకు సువార్త ప్రకటించుడి యని
క్రీస్తు తన శిష్యుల కాజ్ఞాపించి, "నమ్మి బాప్తిస్మము పొందినవాడు
రక్షింపబడును; నమ్మని వానికి శిక్ష విధించబడును" అని చెప్పెను
(మార్కు 16 : 15, 16). పేతురు కొర్నేలికి అతని యింటివారికి
సువార్తను బోధించిన తరువాత వారు దేవునికి విధేయులగుటకు యిష్ట
కలిగి యున్నారని గ్రహించి, "మనవలె పరిశుద్ధాత్మను పొందిన వీ
బాప్తిస్మము పొందకుండ ఎవడైనను నీళ్ళకు ఆటంకము చేయగల
అని చెప్పి యేసుక్రీస్తు నామమందు వారు బాప్తిస్మము పొందవలెనని
ఆజ్ఞాపించెను" (అపొ. కా. 10:47, 43). ప్రభువు యిచ్చిన ఆజ్ఞలలో
ఏదో ఒక దానికి లోబడకుండ ఒకడెట్లు రక్షింప బడగలడు ?

2. ఒకడు రక్షింపబడు నిమిత్తము, పాపక్షమాపణ పొం
నిమిత్తము, తనపాపములు కడిగి వేయబడు నిమిత్తము బాప్తిస్మ
పొందవలెను. ఒకడు బాప్తిస్మము పొందునపుడేమి జరుగునో తెలియ
జేయుటకు అనేక భావములు (పదములు) వాడబడెను. అయితే ప్ర
సందర్భములోను దేవుని చిత్తమునకు లోబడువాడు రక్షింపబ
నిమిత్తము అతడు బాప్తిస్మము పొందినట్లు మనము చూడగలము
అపొ. పేతురు ఇట్లు వ్రాసెను: "దానికి సాదృశ్యమైన బాప్తిస్మ
ఇప్పుడు మిమ్మును రక్షించుచున్నది; అదేదనగా శరీరమాలిన్య
తీసివేయుట కాదుగాని యేసుక్రీస్తు పునరుత్థాన మూలముగా దే
విషయము నిర్మలమైన మనస్సాక్షి నిచ్చు ప్రత్యుత్తరమే" (I పేతు
3:21). మరల అతడిట్లనెను : "మీరు మారు మనస్సుపొంది
క్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తి
పొందుడి; అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరమును పొందుదు

(అపొ. కా. 2:38). అననీయ పౌలుతో యిట్లనెను : "గనుక నీవు తడవు చేయుట ఎందుకు? లేచి ఆయన నామమును బట్టి ప్రార్థన చేసి బాప్తిస్మము పొంది నీ పాపములను కడిగి వేసికొనుము" (అపొ. కా. 22:16). ఈ వచనములన్నిటిలోను చివర కలిగే ఫలితము రక్షణ అని నీవు చూడగలవు. బాప్తిస్మము ఒక్కటి మాత్రమే అవసరమని ఈ వచనములు చెప్పుటలేదు గాని మరికొన్ని సంగతులతో పాటు బాప్తిస్మము అవసరమని చెప్పబడుట నీవు గమనించ గలవు. ఇంకొక మాటలో బాప్తిస్మ మొక్కటి మాత్రమే యెవనిని రక్షింపదుగాని ఒకడు దేవుని చిత్తమును విని, విశ్వసించి తన పాపముల విషయమై మారు మనస్సు పొంది, క్రీస్తు దేవునికుమారుడని ఒప్పుకొని బాప్తిస్మము పొందినప్పుడు అతని పాపములు క్షమించబడును, కడిగివేయబడును. దీనిని చేయకుండ యెవడైనను రక్షింపబడగలడను భావము లేఖనములను చదువుటవలన కలుగదు.

3. తిరిగి జన్మించుటకు బాప్తిస్మము అవసరము గనుక ఒకడు బాప్తిస్మము పొందవలెను. క్రీస్తు యిట్లనెను : "ఒకడు నీటి మూలముగాను ఆత్మమూలముగాను జన్మించితేనేగాని దేవుని రాజ్యములో ప్రవేశింపలేడు" (యోహాను 3:5). క్రొత్త జన్మను గూర్చి ప్రభువు నీకొదేముతో సంభాషించు సరికి రాజ్యము లేక సంఘము ఇంకను స్థాపించబడలేదు, గాని అది త్వరలో స్థాపించబడబోవుచున్నది. అది స్థాపించబడినప్పుడు దానిలో ప్రవేశించుటకు ఆత్మమూలముగను నీటి మూలముగను జన్మించుట అవసరమని ప్రభువు చెప్పెను. మారు మనస్సు పొంది పాప క్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొందిన వారిని ప్రభువు సంఘములో దినదినము చేర్చుచుండెనని తరువాత మనము కనుగొనగలము (అపొ.కా. 2:38; 2:47). ఇది బాప్తిస్మమును క్రొత్త జన్మతో కలుపుచున్నది. అయితే బాప్తిస్మము క్రొత్త జన్మలో ఒక భాగమెట్లగును? ప్రభువు చెప్పిన దానిని మరల ఒకసారి

చూడుము. దేవుని రాజ్యములో ప్రవేశించవలెనని ఒకడు ఆత్మ మూలముగాను నీటిమూలముగాను జన్మించవలెనని ఆయన చెప్పెను. ఈ వచనములో నీరు బాప్తిస్మమును సూచించుచున్నది. ఫిలిప్పు ఐతియొపీయ నపుంసకునికి నీటిలో బాప్తిస్మమిచ్చెను (అపొ.కా. 8:35-39). అనగా ఒకడు నీటిలో పాతిపెట్టబడి (కొలస్స 2:12) దానిలో నుండి వెడలివచ్చునప్పుడు అతడు జన్మించినవాడగును. అయితే ఆత్మద్వారా జన్మించుట యనగా నేమిటి? నీటిద్వారా జన్మించుట ఆత్మయొక్క నడిపింపును బట్టి అనగా ఆత్మయొక్క మాటలగు లేఖనములనుబట్టి జరిగించబడును. ఆ సమయమందు మన ఆత్మలను జీవింప జేయునట్లు ఆయాత్మ మనలో ప్రవేశించును. తద్వారా మనము పాపములో యున్నప్పుడు మృతులమై యున్నట్లుండక సజీవులుగా చేయబడుదుము. పేతురు ఇట్లనెను : "మీరు సత్యమునకు విధేయులవుటచేత మీ మనస్సులను పవిత్రపరచుకొనినవారై యుండి యొకనినొకడు హృదయపూర్వకముగాను, మిక్కుటముగాను ప్రేమించుడి" (I పేతురు 1:22). గనుక లేఖనముల ప్రకారము బాప్తిస్మము పొందినవారు తిరిగి జన్మించినవారు; వారు ప్రభువు కుటుంబ సభ్యులు, ఆయన సంఘసభ్యులు గాని లేఖనముల ప్రకారము బాప్తిస్మము పొందనివారు తిరిగి జన్మించినవారు కారు గనుక వారింకను తమపాపములలోనే యున్నారు.

4. ఒకడు క్రీస్తులోనికి ప్రవేశించుటకు బాప్తిస్మము పొందవలెను. క్రీస్తులోనికి ప్రవేశించుటకు ఒకే ఒక్క మార్గమున్నదని లేఖనములు చెప్పుచున్నవి. అది బాప్తిస్మమను మార్గము. బాప్తిస్మమొక్కదానిని గూర్చియే ఇక్కడ మనము మాటలాడుట లేదుగాని విశ్వాసము, మారుమనస్సు, ఒప్పుకోలుతో కలసియున్న బాప్తిస్మమును గూర్చి మాట్లాడుచున్నాము. ప్రభువు బోధనుబట్టి యున్న బాప్తిస్మమునుగూర్చి, ఒకని ఈ లోకమునుండి క్రీస్తులోనికి ప్రవేశపజేయు ఆఖరిమెట్టగు దానిని గూర్చి మనము మాట్లాడుచున్నాము. ఈ బా

స్నమము ఒకని క్రీస్తులోనికి ప్రవేశపెట్టును. క్రీస్తులోనికి ప్రవేశించు వేరొక మార్గము ఏదియును లేదు. పౌలు ఇట్లు వ్రాసెను: "క్రీస్తు లోనికి బాప్తిస్మము పొందిన మీరందరు క్రీస్తును ధరించుకొని యున్నారు" (గలతీ 3:26, 27). "క్రీస్తు యేసులోనికి బాప్తిస్మము పొందిన మన మందరము ఆయన మరణములోనికి బాప్తిస్మము పొందితిమని మీరెరుగరా?" యని అతడు మరల వ్రాసెను (రోమా 6:3). "కాగా ఎవడైనను క్రీస్తునందున్న యెడల వాడు నూతన సృష్టి; పాతవి గతించెను, ఇదిగో క్రొత్తవాయెను" (2 కొరింథీ 5:17). ఒకడు క్రీస్తులో ఉన్న యెడల అతడు నూతనసృష్టియని నీవు ఇక్కడ గమనింపగలవు. అయితే ఒకడు నూతనసృష్టి యెట్లగును? ఇది ఇంతకు ముందు యోహాను 3:5 లో చదివినట్టి క్రొత్తజన్మలో సంభవించును. ఇదంతయు బాప్తిస్మముద్వారా సంభవించునని మనస్సునందుంచు కొనుము. యెవడైనను బాప్తిస్మము లేకయే రక్షింపబడితినని చెప్పు కొనుచుండిన యెడల, అతడు క్రీస్తునకు వెలుపల క్రీస్తు లేకయే రక్షింపబడితినని చెప్పుకొనుచున్నాడు. ఏలయనగా క్రీస్తులోనికి ప్రవే శించుటకు ఒకడు బాప్తిస్మము పొందవలెనని బైబిలు బోధించుచున్నది. క్రీస్తులో రక్షణ యున్న యెడల, ఆయనకు వెలుపల రక్షణలేదనునది తేటగా యున్నది. యిది మరల బాప్తిస్మము యొక్క ప్రాముఖ్యతను మనకు చూపించుచున్నది.

5. ఒకడు సంఘములో ప్రవేశించుటకు బాప్తిస్మము పొంద వలెను. అపో. పౌలు ఇట్లనెను: "మన మందరము ఒక్క శరీరము లోనికి ఒక్క ఆత్మయందే బాప్తిస్మము పొందితిమి" (1 కొరింథి 12:13). మన మందరము ఒక్క శరీరములోనికి బాప్తిస్మము పొందితి మని ఈ లేఖకుడు చెప్పుచున్నదానిని గమనించుము. అయితే ఆ శరీర మేమిటి? ఆ శరీరము సంఘము. ఒకే ఒక్క శరీరమున్నదని అదే లేఖకుడు చెప్పుచున్నాడు (ఎఫెసీ 4:4). ఆశరీరమే సంఘము (కొలస్స

1:18) లేక సంఘమే ఆశరీరము (ఎఫెసీ 1:22, 23). 1 కొరింథీ 12వ అధ్యాయములో శరీరమును గూర్చి అతడనేకసార్లు వ్రాసెను గాని 12:27 లో అతడు క్రీస్తు శరీరమును గూర్చి వ్రాసెను. శరీరమే సంఘమై యున్న యెడల అతడు క్రీస్తు సంఘమును గూర్చి మాట్లాడుచున్నాడు. అయితే ఒకడు సంఘములోనికెట్లు ప్రవేశించును? మార్కు 16:16 లో నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడునని క్రీస్తు చెప్పెను. మరియు అపో. కా. 2:47 లో ఈ రక్షింపబడినవారిని ప్రభువు తన సంఘములో చేర్చుచుండెనని కనబడుచున్నది. మనము ఒకే ఆత్మద్వారా ఒకే శరీరములోనికి బాప్తిస్మము పొందితిమని పౌలు చెప్పెను. పరిశుద్ధాత్ముడు మనకు వాక్యమును అనగా క్రొత్త నిబంధనను యిచ్చెనుగనుక, మనమా వాక్యమునకు లోబడినప్పుడు, ఆత్మ యిచ్చిన నడిపింపునుబట్టి మనము ఒకే సంఘములోనికి బాప్తిస్మము పొందితిమి. ఎవరైతే ప్రభువు చిత్తమునకు లోబడి వాక్యప్రకారము బాప్తిస్మము పొందారో వారు ప్రభువు సంఘసభ్యులు, యెవరు దానిని జరిగించుటకు నిరాకరింతురో వారు క్రీస్తుకు ఆయన సంఘముకు వెలుపలయుండి నశింతురు. ఒకడు దేవుని వాక్యమునుబట్టి నడిపించబడగోరుచున్న యెడల అతడు గ్రహించుకొను సంగతి యిదే.

బాప్తిస్మము పొందుటకు యింకా అనేక కారణములను నిరూపించవచ్చును. అయితే బాప్తిస్మము అవసరమని అది రక్షింపబడుట కవసరమని నమ్మకము కలుగ జేయుటకు సరిపడినంత ఈ వాక్యములో చెప్పబడి యున్నది. ఒకడు ప్రభువునకు లోబడకుండ తాను రక్షింపబడితినని, క్రీస్తునందున్నానని, ఆయన సంఘమందున్నానని యెట్లు చెప్పగలడు? ఈ సంగతులు అట్లున్నవో లేవో యని తెలిసికొనుటకు నీవు దేవుని వాక్యమును పరిశోధించి కనుగొనుము. ప్రయత్నము చేసి, ఈ యంశముపై దేవుని కోరికను గ్రహించుకొని నప్పుడు ఆయన చెప్పిన రీతిగ నీవు తప్పకుండ బాప్తిస్మము పొందెదవు.

# చిలకరింపు, కుమ్మరింపు, ముంచడము ఇందులో ఏది ?

## (Sprinkling, Pouring or Immersion - which ?)

"నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును; నమ్మనివానికి శిక్ష విధించబడును" (మార్కు 16:16).

**I** నీటి బాప్తిస్మము ఆజ్ఞాపింపబడెను:

**A)** మత్తయి 28:19. "కాబట్టి మీరు వెళ్ళి సమస్త జనులను శిష్యులనుగా చేయుడి; తండ్రియొక్కయు, కుమారుని యొక్కయు, పరిశుద్ధాత్మ యొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మమియ్యుడి".

**B)** అపొ. కా. 2:38. "పేతురు - మీరు మారు మనస్సుపొంది పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి; అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరమును పొందుదురు".

**C)** అపొ. కా. 10:48. "యేసు క్రీస్తు నామమందు వారు బాప్తిస్మము పొందవలెనని అతడు ఆజ్ఞాపించెను".

**D)** అపొ. కా. 18:8. "మరియు కొరింథీయులలో అనేకులు విని విశ్వసించి బాప్తిస్మము పొందిరి".

**E)** అపొ. కా. 22:16. "గనుక నీవు తడవుచేయుట ఎందుకు? లేచి ఆయన నామమును బట్టి ప్రార్థన చేసి బాప్తిస్మము పొంది నీ పాపములను కడిగి వేసికొనుము".

**F)** రోమా 6:3. "క్రీస్తు యేసులోనికి బాప్తిస్మము పొందిన మన మందరము ఆయన మరణములోనికి బాప్తిస్మము పొందితిమని మీరెరుగరా?".

G) రక్షణ పొందవలెనన్న, క్రీస్తుతో చేర్చబడ వలెనన్న క్రీస్తును, ఆయన అపొస్తలులును బాప్తిస్మమును ఆజ్ఞాపించినట్లు ఇక్కడ మనము చూడగలుగు చున్నాము.

II బాప్తిస్మము పొందగల అభ్యర్థు లెవరు ?

a) బోధింపబడగలవారు (మత్తయి 28:18-20).

b) విశ్వసింప గలవారు (మార్కు 16:15, 16).

c) మారుమనస్సు పొందిన వారు (అపొ. కా. 2:38).

d) ఒప్పుకొనినవారు (అపొ. కా. 8:37).
"ఫిలిప్పు, నీవు పూర్ణ హృదయముతో విశ్వసించిన యెడల బాప్తిస్మము పొందవచ్చునని చెప్పెను. అతడు యేసుక్రీస్తు దేవుని కుమారుడని విశ్వసించు చున్నానని యుత్తరమిచ్చెను" అని కొన్ని ప్రాచీన ప్రతులలో వ్రాయబడి యున్నది.
మత్తయి 10:32; రోమా 10:9-10 ల నుండి క్రీస్తు దేవుని కుమారుడని ఒప్పుకొనవలసిన ప్రాముఖ్యతను గమనించుము.

e) పసిబిడ్డలు బాప్తిస్మము పొందగల అభ్యర్థులుకారు.

1. వారు నశించిన స్థితిలో లేరు; నశించనివాడు రక్షింప బడ వలసిన పనిలేదు. పసిబిడ్డలకు పాప మేమియు లేదు వారు సురక్షితులే.

2. పసిబిడ్డలు విశ్వసించలేరు, మారుమనస్సు పొందలేరు ఒప్పుకొనలేరు (అపొ. కా. 8:37).

III. క్రొత్త నిబంధనలో కొందరు మరల బాప్తిస్మము పొందిరి :

a) క్రీస్తు చట్టము అమలులోనికి వచ్చిన తరువాత యోహాను బాప్తిస్మము పొందిన 12 మందిని పౌలు కనుగొనెను (అపొ. కా. 19:3).

b) పౌలు చేసిన ఉపదేశమునుబట్టి వారు యేసుప్రభువు నామమున అనగా ఆయన అధికారము చొప్పున ఆయన నియమించిన ప్రయోజనముకొరకు బాప్తిస్మము పొందవలెనని వారు గ్రహించుకొనిరి.

c) ఈ రోజుకూడ అనేకులు కాని విధముగను, కాని కారణముల కొరకును బాప్తిస్మము పొందినవారున్నారు. అట్టివారు పాప క్షమాపణకొరకు బాప్తిస్మము పొందవలెను (అపొ. కా. 2:38; రోమా 6:1-11).

V చిలకరింపు, కుమ్మరింపు, ముంచడము—ఇందులో యేది :

a) బాప్తిస్మము ఒక సమాధి. "మీరు బాప్తిస్మమందు ఆయనతో కూడ పాతిపెట్టబడినవారై ఆయనను మృతులలోనుండి లేపిన దేవుని ప్రభావమందు విశ్వసించుటద్వారా ఆయనతో కూడ లేచితిరి" (కొలస్స 2:12).

b) బాప్తిస్మమునకు ఈ దిగువసంగతులు అవసరము :

1. విస్తారమైన నీళ్లు (యోహాను 3:23).
2. నీటియొద్దకు వెళ్లుట (అపొ. కా. 8:36).
3. నీటిలోనికి వెళ్లుట (అపొ. కా. 8:38).
4. నీటిలో నుండి వెడలి వచ్చుట (మత్తయి 3:16). యేసు యోహానుచే బాప్తిస్మము పొందెను. పాపక్షమాపణ నిమిత్తము కాదుగాని నీతి యావత్తును నెరవేర్చుటకు ఆయన బాప్తిస్మము పొందెను. ఆయనలో పాప మేమియు లేదు.

c) దేవుని వాక్యములో 'బాప్తిస్మము' :

1. బాప్తిస్మమను పదము గ్రీకులో బాప్టిజో, దీనికి ముంచుట, నీటిలో మునగ బెట్టుట, పాతిపెట్టుట యని అర్థము.
2. చిలకరించుట అను పదము గ్రీకులో రేంటిజో; కుమ్మరించుటకు కీయో.

3. బాప్తిస్మమును గూర్చి చెప్పబడినప్పుడు గ్రీకు కొ. ని. లో యెల్లప్పుడు బాప్టిజో అను పదము వాడబడెను.

V) చిలకరింపు, కుమ్మరింపుల చరిత్ర :

A) నోవెషన్ అను నతడు జబ్బుపడి మంచము పట్టి యుండగా మొట్ట మొదటిగా క్రీ॥ శ॥ 251 లో చిలకరించబడెను.

B) మొదట వికలాంగులకు మాత్రమే చిలకరింపు, కుమ్మరింపు ఇయ్యబడేది.

C) క్రీ॥ శ॥ 1311లో రావెన్నలో జరిగినసభ రోమన్ కేథలిక్కు సంఘములో చిలకరింపును చట్టబద్ధముచేసెను.

D) చిలకరింపు, కుమ్మరింపులు మానవ కల్పితములు గనుక దేవుని రక్షణ సంకల్పమును అవి జరిగించలేవు.

VI. క్రొత్త నిబంధన బాప్తిస్మపు ప్రయోజనములు :

A) అది యిప్పుడు మనలను రక్షించుచున్నది (1 పేతురు 3:20-21).

B) దాని ఫలితము, పాపక్షమాపణ (అపో. కా. 2:38).

C) అది పాపములను కడిగివేయును (అపో. కా. 22:16).

D) అది మనలను క్రీస్తులో ఉంచును (గలతీ 3:26, 27).

E) మనము క్రీస్తు మరణములోనికి బాప్తిస్మము పొందియుంటిమి (రోమా 6 : 3, 4). క్రీస్తు తన మరణములో రక్తము చిందించెను (యోహాను 19:32-37). మన మాయన మరణములోనికి బాప్తిస్మము పొందితిమి. మన పాపములను కడిగివేయు రక్తము దరికి బాప్తిస్మములోనే మనము చేరుకొనగలము.

నీ గ్రామములో యున్న క్రీస్తు సంఘారాధనలకు హాజరుకమ్ము; సువార్తకు ఇప్పుడే లోబడుము !!

—బిల్ స్ప్రెయిట్. Sr.

# అనేక సంఘములు

## ( Too many Churches )

ఒక వూరిలో ఒక మనుష్యుడు క్రైస్తవ్యములో ఒక సంగతి అతనిని బాధపెట్టుచున్నట్లు నాకొకసారి చెప్పాడు. "ఎందువలన అనేక సంఘము లున్నవి?" యని అతడు నన్నడిగెను.

ఈ ప్రశ్నను నీ వెన్నడయినా ఆలోచించావా? ఈసంఘము లన్నియు దేవునికి ఇష్టపూర్వకమైనవా యని నీవెన్నడయిన అడిగావా? డినామినేషనులు బైబిలు అధికారమును పొంది యున్నవాయని నీవెన్నడయినా ఆలోచించావా? డినామినేషనులు ఎక్కడినుండి వచ్చినవి? అవన్నియును సరియైనవయితే బైబిలుకూడ సత్యమా? మనము ఈ జీవితాన్ని ఒక్కసారి మాత్రమే సాగించగలము గనుక ఈ ప్రశ్నలకు సరియైన జవాబును కనుగొని సత్యమందు మనము నిలిచి యుండవలెను.

### ఐక్యత అవసరము

"మరియు నీవు నన్ను పంపితివని లోకము నమ్మునట్లు, తండ్రీ, నాయందు నీవును నీయందు నేనును ఉన్నలాగున వారును మనయందు ఏకమై యుండవలెనని వారి కొరకు మాత్రము నేను ప్రార్థించుటలేదు; వారి వాక్యమువలన నాయందు విశ్వాసముంచు వారందరును ఏకమై యుండవలెనని వారి కొరకును ప్రార్థించుచున్నాను" (యోహాను 17 : 20, 21).

క్రీస్తుకును ఆయన తండ్రికినిగల ఏకత్వమును క్రీస్తుయొక్క అనుచరులు కలిగియుండవలెను. మనము పాలనపద్ధతిలోను, బోధలోను, ఆరాధనలోను ఏకమై యుండవలెనని ఆయన ప్రార్థననుబట్టి మనము గ్రహించుకొనగలము. డినామినేషన్లవలె విభజింపబడిపోవుట క్రీస్తు ప్రార్థనకు వ్యతిరేకముగ యుండుటయే.

"సహోదరులారా, మీరందరు ఏకభావముతో మాటలాడ వలెననియు, మీలో కక్షలు లేక యేకమనస్సుతోను ఏక తాత్పర్యముతోను, మీరు సన్నద్ధులై యుండవలెననియు మన ప్రభువైన యేసు క్రీస్తు పేరట మిమ్మును వేడుకొనుచున్నాను" (1 కొరింథీ 1:10). కొరింథులో సంఘము చీలికలాయెను. గాని అది దేవుని అనుమతి బడయలేదు. అందువలన వారు ఏకభావముతో మాటలాడవలెననియు, విభజనలకు స్వస్తి చెప్పవలెననియు వారికి బోధింపబడెను. "సహోదరులు ఐక్యతకలిగి నివసించుట ఎంతమేలు! ఎంత మనోహరము!" (కీర్తన 133:1).

## ఒకే ఒక్క సంఘము

"నా సంఘమును కట్టుదును" అని యేసు చెప్పెను (మత్తయి 16:18). అపొస్తలుల కార్యములు అను పుస్తకమును లూకా వ్రాయుసరికి ఒకే ఒక్క సంఘము ఉండెను. "మరియు రక్షింపబడుచున్న ప్రతివారిని ప్రభువు ప్రతిదినము సంఘములో చేర్చుచుండెను" (అపొ. కా. 2:47). ప్రభువు కట్టుదునని చెప్పిన సంఘమే అప్పటికి నిలిచియుండెను. అది క్రీస్తు సంఘము. ఆదిలో ఒకే ఒక్క సంఘముండెను గనుక ఒకడు చేర్చబడు నిమిత్తము మరొక సంఘమేమియు లేదు.

## సత్యము నుండి తొలగిపోవుట

ప్రభువు యొక్క స్వంత చిత్తమునుబట్టి క్రీస్తు సంఘము స్థాపించబడెను. అది ఆయన నామమును ధరించెను, దైవానుమతి బడసిన ఆరాధనక్రమము ననుసరించెను, దేవుడేర్పరచిన పాలనపద్ధతిని కలిగియుండెను మరియు పాపులకు దేవుని రక్షణ సంకల్పమును బోధించెను. అయితే కొద్ది కాలములోనే దేవుని సంకల్పమునకు బదులు మానవ కల్పితముల నుంచుటద్వారా సంఘము సత్యము నుండి తొలగిపోయెను.

"అయితే కడవరి దినములలో కొందరు ... విశ్వాసభ్రష్టు లగుదురని ఆత్మ తేటగా చెప్పుచున్నాడు" (1 తిమో 4:1). "నేను వెళ్లిపోయిన తరువాత క్రూరమైన తోడేళ్ళు మీలో ప్రవేశించునని నాకు తెలియును; వారు మందను కనికరింపరు" (అపొ. కా. 20:29).

ఈ దోషముల ఫలితముగా భ్రష్టత్వములో పడిపోయిన సంఘము ఒకటి రోమా పట్టణమును కేంద్రముగా చేసికొనెను. క్రీ॥శ॥ 1500 లో మార్టిన్ లూథరుతో ఆరంభమయిన ప్రొటెస్టాంట్ సవరణోద్యమము డినామినేషనులకు ఆరంభమాయెను. వారిలో కొందరు కొన్ని తప్పులను సవరించిరిగాని అన్ని విషయములలోను ఆదిలో ఈయబడిన దేవుని నమూనా యొద్దకు లేక ప్రణాళిక యొద్దకు తిరిగి రాలేకపోయిరి. వారనుసరించిన మానవకల్పిత నామములు, సిద్ధాంతములు, ఆరాధనలు, ఆచారములను వారు వీడి వాటికి బదులుగా దేవుని నామము, బోధలు, ఆరాధనాచారములను వారు మొదలిడవలెను. బైబిలులో కనబడని నామము, సిద్ధాంతములనువీడి, బైబిలులో కనబడని మరొక నామమును సిద్ధాంతమును అనుసరించుటలో కలిగే ప్రయోజన మేమిటి?

## పునరుద్ధరణ అవసరము

విభజనలు దేవుని కిష్టమైనవికావు. ఏలయనగా అందరు ఒకే నియమము చొప్పున క్రమముగా నడుచుకొనవలెను (ఫిలిప్పీ 3:16). యేసు ఒకే ఒక్క సంఘమును స్థాపించెను. దేవుడు ఒకే ఒక్క సంఘమునకు అనుమతి యిచ్చెను. దేవుని వాక్యముపై ఆధారపడిన ఏకత్వముకొరకు బైబిలు ఇంకను విజ్ఞాపన చేయుచున్నది.

మనము క్రీస్తు సంఘమును పునరుద్ధరించవలెను. దీనిని మన మెట్లు సాధించగలము? సంఘము కొరకు ఆదిలో ఈయబడిన దేవుని ప్రణాళికకు వెళ్ళి దేవుని నమూనాను అనుసరించుటద్వారా

దీనిని సాధించగలము. మనము బైబిలు నామమును ధరింతుము, బైబిలు ననుసరింతుము, బైబిలు ఆరాధన ననుసరింతుము. మరియు పాపులకు బైబిలు రక్షణ సంకల్పమును బోధింతుము. ఈ విధముగా మాత్రమే మనము క్రీస్తు సంఘముగా యుండగలము.

### మీకు మా విజ్ఞాపన

మీరు ప్రతి డినామినేషన్‌ను విడిచిపెట్టండి; బైబిలులో బోధింపబడని ప్రతి నామమును, బోధను ప్రక్కకు త్రోసివేయండి. క్రీస్తు సంఘ సభ్యులు కండి. సంఘములో నమ్మకముగా యుండండి. మీరు క్రైస్తవ జీవితమును జీవించిన తరువాత రక్షింపబడిన వారందరితో పరలోకములో యుండుటకు మీకు అవకాశము దొరుకును. యేసు మిమ్మును రక్షించగోరుచున్నాడు, గాని మీరాయన సంఘములో యుండవలెను. ఏలయనగా ఆయనే సంఘమయిన ఆ శరీరమునకు రక్షకుడు (ఎఫెసీ 5:23).

— ఆల్బర్ట్ గార్డనర్.

---

## దేవుడాజ్ఞాపించును, మానవుడు లోబడును
## (God commands, Man obeys)

దేవుని ప్రేమించుచున్నామని చెప్పుకొనుచు ఆయన మాటలకు లోబడని వారనేకులు ఉన్నారు. వారు దేవుని నిర్లక్ష్యము చేయుచున్నారు. దేవుని ప్రేమించుచున్నామని, భక్తిపరులమే అని వారు చెప్పుకొందురు గాని వారాయన మాటలను గైకొనరు. అయితే దేవుడు పనిచేయు విధానమును మీరు తెలిసికొనవలెనని కోరుచున్నాను. అదేమంటే దేవుడాజ్ఞాపించును, మానవుడు లోబడును. అయితే మానవుడు లోబడిన యెడల దేవుడతనిని ఆశీర్వదించును. అయితే దేవుడాజ్ఞాపించినప్పుడు మానవు డవిధేయత చూపిన యెడల ఆ మాన

వుని దేవుడు శిక్షించును; ప్రతిదండన చేయును. మానవుడు దేవుని ఆజ్ఞకు లోబడినప్పుడు ఆయన అతని విశ్వాసమును కనుగొనునని బైబిలు బోధించుచున్నది.

ఒక పుట్టు గుడ్డివాడు తన గుడ్డితనమును బాగుచేయించుకొనగోరి యేసు నొద్దకు రాగా ఆయన ఉమ్మితో బురదచేసి, వాని కన్నులమీద ఆ బురదపూసి నీవు సిలోయము కోనేటికి వెళ్ళి అందులో కడుగుకొనుమని అతనితో చెప్పెను. వాడు యేసు చెప్పిన రీతిగనే వెళ్ళి కడుగుకొని చూపుగలవాడై వచ్చెను (యోహాను 9:1-7). అతడు యేసు చెప్పిన మాట ప్రకారము చేసినప్పుడే శుద్ధుడాయెను. గాని అంతకు ముందు కాదు.

పాత నిబంధనలో, రెండవ రాజుల గ్రంథము 5వ అధ్యాయములో ఒక కుష్టురోగిని దేవుడు బాగు చేసెను. అతని పేరు నయమాను. సిరియా దేశపు సైన్యాధిపతియగు నయమాను గుర్రములతోను, రథములతోను వచ్చి దేవుని ప్రవక్తయైన ఎలీషా యింటిద్వారము ముందర శుద్ధుడగుటకై నిలిచి యుండగా, "నీవు యొర్దాను నదికి పోయి యేడుమారులు స్నానము చేయుము. నీ ఒళ్లు మరల బాగై నీవు శుద్ధుడవగుదువని" అతనికి చెప్పబడెను. అయితే నయమాను ఈ సామాన్య సూత్రమునకు లోబడ నొల్లక కోపము తెచ్చుకొని కుష్టురోగముతో తన దేశము తిరిగి వెళ్ళిపోబోయెను. గాని అతని దాసుని యొక్క మంచి సలహా ననుసరించి, అతడు పోయి దైవజనుడు చెప్పినట్లు యొర్దాను నదిలో ఏడుమారులు మునుగగా అతని దేహము పసిపిల్ల దేహమువలెనై అతడు శుద్ధుడాయెను. మనము దేవుని ఆజ్ఞలకు లోబడునప్పుడే దేవుడు మన విశ్వాసమును కనుగొనును! అందుకే దేవుని కుమారుడైన యేసుక్రీస్తు, "మీరు నన్ను ప్రేమించిన యెడల నా ఆజ్ఞలను గైకొందురు" అని చెప్పెను (యోహాను 14:15). మీరు నన్ను ప్రేమించిన యెడల ఏ కారణము చేతనయినను నన్ను నిర్ల

క్ష్యము చేయకుడి గాని, నిజానికి నా ఆజ్ఞలకు విధేయత చూపుడి అని ఇంకొక మాటలో ఆయన చెప్పుచున్నాడు.

దేవుని ఆజ్ఞలకు విధేయత చూపని యెడల మానవునికి కలిగే ప్రతి దండన యెట్టిదో కూడ బైబిలు అతి విశదముగ బోధించుచున్నది. దేవుని మాటకు అవిధేయత చూపి నశించిన యిద్దరి మనుష్యులను మనము ఇక్కడ జ్ఞాపకము చేసికొందము. వారు నాదాబు, అబీహు అనువారు; దేవుని ప్రధాన యాజకుడైన అహరోను కుమారులు. వీరు యెహోవా తమ కాజ్ఞాపింపని వేరొక అగ్నిని ఆయన సన్నిధికి తేగా యెహోవా సన్నిధినుండి అగ్ని బయలుదేరి వారిని కాల్చివేసెను; వారు యెహోవా సన్నిధిని మృతిబొందిరి (లేవీ 10:1-2).

నిర్గమకాండము 32వ అధ్యాయములో ఒక సంఘటనను మనము చదువగలము. సీనాయి కొండపై దేవుని యొద్ద నుండి పది ఆజ్ఞలుగల రెండు పలకలను అందుకొనిన తరువాత, కొండక్రిందనున్న ఇశ్రాయేలీయులు దేవుడు వారికి నియమించిన త్రోవనుండి తొలగి పోయి తమకొరకు ఒక బంగారు దూడను చేసికొని దానికి మ్రొక్కు చున్నారని మోషే తెలిసికొనెను. అతడు కొండ దిగివచ్చి అందరికి కనబడులాగున పాళెము యొక్క ద్వారమున నిలబడి, యెహోవా పక్షముననున్న వారందరు నా యొద్దకు రండి అనగా లేవీయులందరు అతని యొద్దకు కూడివచ్చిరి. వారట్లురాగా వారిలో ప్రతి వాడును తన కత్తి తీసికొని బంగారు దూడకు మ్రొక్కిన వారినందరిని హతము చేయవలెనను దేవుని ఆజ్ఞను మోషే వారికిచ్చెను. ఈ లేవీ కుమారులు దేవుని ఆజ్ఞకు విధేయులైరి. ఆ దినమందు ప్రజలలో ఇంచుమించు మూడు వేలమంది కూలిరి యని లేఖనములు చెప్పుచున్నవి. దేవుడు విగ్రహారాధన చేయరాదని ఆజ్ఞాపించెను. ఇశ్రాయేలీయులు అవిధేయత చూపగా దేవుడు ఇంచుమించు మూడువేలమందిని ఒక రోజున హతము చేసెను.

పాతనిబంధనలోను, క్రొత్త నిబంధనలోను కూడ ఇట్టి సంద ర్భములను అనేకములను మనము కనుగొనగలము. వాటన్నిటినుం డియు మనము నేర్చుకొనవలసిన పాఠము యిదే. దేవు డాజ్ఞాపించును, మానవుడు లోబడును. అవిధేయతను దేవుడు సహించనే సహించడు.

క్రొత్త నిబంధనలో అపొస్తలుల కార్యములు 5వ అధ్యాయ ములో అననీయ సప్పీరా అను దంపతులు దేవుని యెదుట అబద్ధ మాడిరి. దేవు డాదినమందే వారిని హతము చేసెను. కల్లలాడు నాలుకను అయన అసహ్యించుకొనును (సామె 6:17).

సువార్తను నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షించ బడునని యేసుక్రీస్తు ఆజ్ఞాపించెను (మార్కు 16:16). ఈ ఆజ్ఞకు మానవుడు లోబడవలసినదే. నమ్మనొల్లని వానికి శిక్ష విధింపబడును. రక్షింపబడ వలెనంటే నీటిలో ముంచడము బొందుట అవుసరము అని బైబిలు బోధించుచున్నది. అయితే బాప్తిస్మము ఒక్కటే ఏ మానవుని ఎన్నడు రక్షించదు. బాప్తిస్మము పొందుమని చెప్పుచున్న వచనమే విశ్వా సము కూడ అవుసరము అని చెప్పుచున్నది. అటు తరువాత ఒకడు మారుమనస్సు పొందవలెను లేని యెడల అతను నశించును అని కూడ యేసు చెప్పెను. తరువాత యేసుప్రభు నందలి విశ్వాసమును మను ష్యుల యెదుట అతడు ఒప్పుకొనవలెను. "మనుష్యుల యెదుట నన్ను ఒప్పుకొను వాడెవడో పరలోకమందున్న నాతండ్రి యెదుట నేనును వానిని ఒప్పుకొందును. మనుష్యుల యెదుట ఎవడు నన్ను ఎరుగ ననునో వానిని పరలోకమందున్న నాతండ్రి యెదుట నేనును ఎరుగ నందును" అని యేసు చెప్పెను (మత్తయి 10:32, 33).

ఇవన్నియు నేడు దేవుడు మానవుని కిచ్చుచున్న ఆజ్ఞలే. యేసునందు విశ్వసించుము. లేనియెడల నీపాపములో నీవే నశింతువు. మారుమనస్సు బొంది బాప్తిస్మము పొందుము, దేవుడు నిన్ను దీవిం చును, నిన్ను రక్షించును. నీవు తిరిగి జన్మించవలెను అని దేవుడు

ఆజ్ఞాపించుచున్నాడు. నీవు నీటిమూలముగాను, ఆత్మ మూలముగాను తిరిగి జన్మించవలెనని ఆయన చెప్పుచున్నాడు. దేవు డాజ్ఞాపించును, మానవుడు విధేయత చూపును. నీవు నమ్మి బాప్తిస్మము పొందిన యెడల రక్షించబడుదువు అని యేసు చెప్పుచున్నాడు. నీవు ఆయనకు లోబడిన యెడల ఆయన నిన్ను ఆశీర్వదించును. ఈ ఒక్కొక్క ఆజ్ఞకు నీవు లోబడుటద్వారా నీవు నీ రక్షణను సంపాదించుకొనుటకు చేయు పుణ్యకార్యములు కావు యివి. గాని వీటికి విధేయత చూపుటలో దేవునియెడల నీకున్న ప్రేమను మాత్రము నిరూపించువాడవగుదువు.

అట్లే నీవు క్రైస్తవుడవయిన తరువాతకూడ ఆయన ఆజ్ఞలకు లోబడుచూ యుండవలెను. ఆయన చెప్పిన రీతిగ క్రైస్తవ జీవితమును జీవించవలెను. ఆయన చెప్పిన రీతిగ దేవుని ఆరాధించవలెను. ఆయన నారాధించునపుడు నీవు ఆయన ఆజ్ఞల నుల్లంఘించిన యెడల ఆయన శిక్షకు పాత్రుడవగుదువు. నాదాబు, అబీహులు దేవుని మాటనుబట్టి గాక తమ తలంపులను బట్టియే దేవుని నారాధించ ప్రయత్నించిరి. అందువలన మృతులైరి. ఆరాధనలో మనము వాద్యములు లేకుండా పాటలు పాడవలెను, ప్రార్థన చేయవలెను, వాక్యోపదేశము జరిగించవలెను, ప్రభు రాత్రి భోజనము నాచరించవలెను, కానుకలియ్యవలెను అని దేవుడు ఆజ్ఞాపించుచున్నాడు. ఈ ఆరాధనను ప్రతి ఆదివారమున జరిగించవలెను. ఈ ఆజ్ఞలకు లోబడి మనము ఆరాధించిన యెడల ధన్యులమే. లేనియెడల దేవుని ఆజ్ఞల నుల్లంఘించిన వారమగుదుము. అయితే అట్టివారి గతి యేమగునో బైబిలు విశదముగా బోధించుచునే యున్నది.

నీవు యెల్లప్పుడు యేసుప్రభువునకు లోబడి జీవించుటకు నిశ్చయించుకో. దేవు డాజ్ఞాపింపగా మానవుడు లోబడవలసినదే యని గ్రహించి జీవించుము. సకలానందము నీదగును! ★

# రెండవ మరణము
## ( The Second Death )

"ఒకడు నామాట గైకొనిన యెడల వాడెన్నడును మరణము పొందడు" అని క్రీస్తు బోధించెను (యోహాను 8:51). మీరేల నా మాటలు గ్రహింపకున్నారు ? మీరు నా మాట విననేరకుండుట వలననే గదా ? మీరు మీ తండ్రియగు అపవాది సంబంధులు; మీ తండ్రి దురాశలు నెరవేర్చగోరుచున్నారు. ఆదినుండి వాడు నరహంతకుడై యుండి సత్యమందు నిలిచినవాడు కాడు; వానియందు సత్యమే లేదు; వాడు అబద్ధమాడునప్పుడు తన స్వభావము ననుసరించియే మాటలాడును; వాడు అబద్ధికుడును, అబద్ధమునకు జనకుడునై యున్నాడు (యోహాను 8:43, 44). క్రీస్తు మాటకు లోబడువాడు మరణములో నుండి జీవములో ప్రవేశించును గాని సాతాను మాటకు లోబడువాడు ఆ జీవమును పొందక మరణమును పొందును. శారీరక మరణమును గూర్చి కాదుగాని ఆత్మీయ మరణమును గూర్చి క్రీస్తు మాట్లాడుచున్నట్లు మనకు విదితమే.

అట్లయితే ఒకడు ఈ ఆత్మీయ మరణోగ్రతకు ఎట్లు గురియౌను ? "పాపము చేయు ప్రతి వాడును ఆజ్ఞను అతిక్రమించును; ఆజ్ఞాతిక్రమమే పాపము" (1 యోహాను 3:4). గనుక ప్రభువు మాటలను అతిక్రమించు ప్రతివాడును మరణము నొందును. "పాపము చేయని వాడు ఒకడును లేడు" (1 రాజులు 8:46). "పాపము చేయక మేలు చేయుచుండు నీతిమంతుడు భూమిమీద ఒకడైనను లేడు" (ప్రసంగి. 7:20.) "ప్రతివాడు నడినెత్తిని వ్యాధి కలిగియున్నాడు" (యెషయా 1:5.) నేను దేశమును పాడుచేయకుండునట్లు ప్రాకారమును దిట్టపరచుటకును, బద్దలైన సందులలో నిలుచుటకును తగిన 'వాడెవడని' నేను ఎంత విచారించినను ఒకడైనను నాకు కనబడలేదు (యెహెజ్కేలు 22:30). యెరూషలేము వీధులలో అటు యిటు పరుగెత్తుచు చూచి

తెలిసికొనుడి; దాని రాజవీధులలో విచారణ చేయుడి; న్యాయము జరిగించుచు నమ్మకముగా నుండ యత్నించుచున్న 'ఒకడు' నాకు కనబడిన యెడల నేను వానిని క్షమించుదును (యిర్మీయా 5:1). భక్తుడు "దేశములో లేకపోయెను, జనులలో యథార్థపరుడు ఒకడును లేడు, అందరును ప్రాణహాని చేయుటకై పొంచి యుందువారే. ప్రతి మనుష్యుడు కిరాతకుడై తన సహోదరుని కొరకు వలలు ఒగ్గును (మీకా 7:2). నీతిమంతుడు లేడు, ఒక్కడును లేడు (రోమా 3:11). అందరును పాపముచేసి దేవు డనుగ్రహించు మహిమను పొందలే పోవుచున్నారు (రోమా 3:23). అందువలననే "పాపములను తీసివేయుటకు క్రీస్తు ప్రత్యక్ష మాయెను" (1 యోహాను 3:5). ఆయన వలననే మరణవిముక్తి కలుగును.

పాపము చేయువాడెవడో వాడే మరణము నొందును (యెహెజ్కేలు 18:4). కుమారుల దోషమునుబట్టి తండ్రులకు మరణశిక్ష విధింపకూడదు. ఎవని పాపము నిమిత్తము వాడే మరణశిక్ష నొందును (ద్వితీ 24:16). మొదటి నిబంధన కాలములో పాపము చేసినవారు మరణశిక్షకు పాత్రులై యుండేవారు. అట్టివారిని రాళ్ళతో కొట్టిగాని శిరచ్ఛేదన చేయుటవలనగాని, అగ్నిలో దహించుటచేతగాని, మ్రానుపై వ్రేలాడదీయుట వలనగాని ఆదోషమునకు శిక్ష విధించి చంపెడివారు. ఆచట్టము భౌతికముగా చంపుట మాత్రమేగాక ఆత్మీయ మరణమునకు వారిని అప్పగించెడిది.

గాని నేటి క్రొత్త చట్టము ఏ మానవునికూడా భౌతికముగా చంపుటకు అనుమతి నిచ్చుట లేదు. "పాపమువలన వచ్చు జీతము మరణము" (రోమా 6:23). "ఆయన ప్రతివానికిని వానివాని క్రియల చొప్పున ప్రతిఫలమిచ్చును" (రోమా 2:6). ఇదిగో నేను త్వరగా వచ్చుచున్నాను. వాని వాని క్రియల చొప్పున ప్రతివాని కిచ్చుటకు

నేను సిద్ధపరచిన జీతము నాయొద్ద ఉన్నది (ప్రకటన 22:12). నేడు మనము పాపము చేసినయెడల ఆ దోషమునకు శిక్ష శీఘ్రముగా రాక పోయినను దానియొక్క జీతము మాత్రము మన కొరకు వేచియుండును. "కొందరి పాపములు తేటగా బయలుపడి న్యాయపు తీర్పునకు ముందుగా నడుచుచున్నవి. మరికొందరి పాపములు వారివెంట వెళ్లు చున్నవి" (1 తిమోతి 5:24).

పిరికివారును, అవిశ్వాసులును (క్రైస్తవులు కానివారు, క్రైస్త వులై విశ్వాసభ్రష్టులైనవారు), అబద్ధికులందరును (అబద్ధము లాడు వారు, అబద్ధబోధలు చేయువారు) అగ్ని గంధకములతో మండు గుండములో పాలుపొందుదురు; ఇది రెండవ మరణము (ప్రకటన 21:8, 22:15). నరకములో పాలు పొందువారి జాబితాను మనము గమనించినట్లైతే, పాపములో హెచ్చుతగ్గులు లేవనియు, అబద్ధికుడును నరహంతకుడును నరకమునకు పాత్రులేననియు తెలిసికొన గల్గు చున్నాము. పాపమువలన వచ్చు ఈజీతము మరణము. ఇది దేవునికిని పాపికిని మధ్య కలుగు నిత్యమైన వియోగము.

"నీతిమంతుడే రక్షింపబడుట దుర్లభమైతే భక్తిహీనుడును, పాపియు ఎక్కడ నిలుతురు?" (1 పేతురు 4:18). పాపము చేయుచు యుండువాడే పాపి. ఒకడు రక్షింపబడిన తరువాత పరిశుద్ధతను సంపూర్తి చేసికొనుటకు మానివేసి, పాపసంబంధమైన క్రియలనే చేయు చున్నట్లయితే అతడు పాపిగా యెంచబడును. "అమూల్యమైన రక్తము చేత అనగా నిర్దోషమును నిష్కళంకమునగు గొఱ్ఱెపిల్లవంటి క్రీస్తు రక్తముచేత, విమోచింపబడితిరని మీరు ఎరుగుదురు గదా?" (1 పేతురు 1:19). గనుకనే ప్రతి నిజక్రైస్తవుడు పరిశుద్ధుడని పిలువ బడెను (2 కొరింథీ 9:1). "నేను పరిశుద్ధుడనై యున్నాను గనుక మీరును పరిశుద్ధులై యుండుడని వ్రాయబడి యున్నది కాగా మీరు

విధేయులగు పిల్లలై, మీ పూర్వపు అజ్ఞానదశలో మీ కుండిన ఆశల
ననుసరించి ప్రవర్తింపక, మిమ్మును పిలిచినవాడు పరిశుద్ధుడై యున్న
ప్రకారము మీరును సమస్త ప్రవర్తనయందు పరిశుద్ధులై యుండుడి"
(1 పేతురు 1:14-16). "మనము పాపము చేయలేదని చెప్పుకొనిన
ఎడల, ఆయనను అబద్ధికునిగా చేయువార మగుదుము; మరియు
ఆయన వాక్యము మనలో ఉండదు" (1 యోహాను 1:10). ఈ వాక్య
మును వ్రాయుటవలన అపొస్తలుడైన యోహానుకూడా - నేను
పాపము చేయకుండా యుండుటలేదని ఒప్పుకొనుచున్నాడు. అంత
మాత్రమున అతనియొక్క పవిత్రత దెబ్బ తినకుండు నిమిత్తము,
ఆ పాప విషయములో మారుమనస్సు పొందినాడు గనుక అతడు
పరిశుద్ధుడే.

గాని కొందరు తమ పరిశుద్ధతను వదలుకొని విశ్వాస భ్రష్టు
లైనట్లు పేతురు చెప్పుచున్నాడు: "వారు ప్రభువును మన రక్షకుడైన
యేసుక్రీస్తు విషయమై అనుభవ జ్ఞానముచేత ఈ లోకమాలిన్యము
లను తప్పించుకొనిన తరువాత మరల వాటిలో చిక్కుపడి వాటిచేత
జయింపబడిన యెడల వారి కడవరిస్థితి మొదటిస్థితి కంటె మరి చెడ్డ
దగును" (2 పేతురు 2:20). అట్టివానికిని అన్యునికిని ఏ భేదము లేదు.
వానియొక్క పాపపు అభ్యాసమే వానిని రెండవ మరణమునకు అప్ప
గించును. ఈ విధముగా ఆ పాపపు జీవితమునకు పాత్రుడైనవాడు
మరణకరమైన పాపమందు నిలిచియున్నాడు. "మరణకరమైన పాపము
కలదు. అట్టి దానిని గూర్చి వేడుకొనవలెనని నేను చెప్పుటలేదు"
(1 యోహాను 5:16). ఉదా: "అట్టి మనస్సాక్షిని కొందరు త్రోసి
వేసి, విశ్వాస విషయమై ఓడ బద్దలైపోయిన వారివలె చెడియున్నారు.
వారిలో హుమెనైయును అలెక్సంద్రును ఉన్నారు; వీరు దూషింప
బడకుండ శిక్షింప బడుటకై వీరిని సాతానుకు అప్పగించితిని"
(1 తిమోతి 1:19, 20). తప్పిపోయినవారు తమ విషయములో దేవుని

కుమారుని సిలువ వేయుచు బాహాటముగా ఆయనను అవమానపరచు చున్నారు. గనుక మారుమనస్సు పొందునట్లు అట్టివారిని మరల నూతనపరచుట అసాధ్యము (హెబ్రీ 6:6).

"సకల దుర్నీతియు పాపము; అయితే మరణకరము కాని పాపము కలదు" (1 యోహాను 5:17). తన సహోదరుడు మరణకరముకాని పాపముచేయగా ఎవడైనను చూచిన యెడల అతడు వేడుకొనును; అతనిబట్టి దేవుడు మరణకరముకాని పాపము చేసిన వానికి జీవము దయచేయును (1 యోహాను 5:16). ఒకడు క్రీస్తు అనుగ్రహించు జీవములో నుండి తొలగిపోయి, తన తప్పును గుర్తించి క్రీస్తును వేడుకొనిన యెడల వాడు మరల ఆ పరిశుద్ధత నొందినట్లే. సహోదరులారా, ఒకడు ఏ తప్పిదములోనైనను చిక్కుకొనిన యెడల ఆత్మ సంబంధులైన మీలో ప్రతివాడు తానును శోధింప బడుదునేమో అని తనవిషయమై చూచుకొనుచు, సాత్వికమైన మనస్సుతో అట్టివానిని మంచిదారికి తీసుకొని రావలెను (గలతీ 6:1). నా సహోదరులారా, మీలో ఎవడైనను సత్యమునుండి తొలగిపోయినప్పుడు మరియొకడు అతనిని సత్యమునకు మళ్ళించిన యెడల, పాపిని వాని తప్పు మార్గము నుండి మళ్ళించువాడు 'మరణము' నుండి యొక ఆత్మను రక్షించి అనేక పాపములను కప్పివేయునని తాను తెలిసికొనవలెను (యాకోబు 5:19, 20). అగ్నిలో నుండి లాగినట్టు కొందరిని రక్షించుడి, శరీర సంబంధమైన అపవిత్ర ప్రవర్తనకు ఏ మాత్రము నొప్పుకొనక దానిని అసహ్యించుకొనుచు భయముతో కొందరిని కరుణించుడి (యూదా : 23). ఈ విధముగా పరిశుద్ధుడు పాపములో పడిన తరువాత పునరుద్ధరింపబడినట్లయితే వాడు ముందుచేసిన పాపము వానికి మరణకరము కాదు. "వారి పాపములను వారి అతిక్రమములను ఇకను ఎన్నటికిని జ్ఞాపకము చేసికొనను అని ప్రభువు చెప్పుచున్నాడు" (హెబ్రీ 10:17). "తన అతిక్రమములకు పరిహారము నొందినవాడు,

తన పాపమునకు ప్రాయశ్చిత్తము నొందిన వాడు ధన్యుడు. ప్రభువు చేత నిర్దోషియని ఎంచబడిన వాడు ధన్యుడు" (రోమా 4:7, 8). ఆ పూర్వపు పాపమంతయు కొట్టివేయబడి యిక వానిపై నిల్చి యుండదు. గనుక అది మరణకరముగాని పాపముగా పరిగణింపబడదు.

"మీలో ఎవడైనను దేవుని కృపను పొందకుండ తప్పిపోవునేమో అనియు, చేదైన వేరు ఏదైనను మొలిచి కలవర పరచుటవలన అనేకులు అపవిత్రులై పోవుదురేమో అనియు, ఒక పూట కూటి కొరకు తన జ్యేష్ఠత్వపు హక్కును అమ్మివేసిన ఏశావువంటి భ్రష్టుడైనను వ్యభిచారియైనను ఉండునేమో అనియు జాగ్రత్తగా చూచుకొనుడి" (హెబ్రీ 12:15,16). సహోదరులారా, జీవముగల దేవుని విడిచిపోవునట్టి విశ్వాసములేని దుష్టహృదయము మీలో ఎవనియందైనను ఒకవేళ ఉండునేమో అని జాగ్రత్తగా చూచుకొనుడి. పాపము వలన కలుగు భ్రమచేత మీలో ఎవడును కఠినపరచబడకుండునట్లు — నేడు అని చెప్పబడు సమయ ముండగానే, ప్రతిదినము ఒకనికొకడు బుద్ధి చెప్పుకొనుడి (హెబ్రీ 3:12-15). మీరు శరీరానుసారముగా ప్రవర్తించిన యెడల చావవలసినవారై యుందురుగాని ఆత్మచేత శారీరక క్రియలను చంపిన యెడల జీవించెదరు (రోమా 8:13).

"క్రీస్తు యేసునందున్న వారికి ఏ శిక్షావిధియు లేదు" (రోమా 8:1). అట్టి వారికి రెండవ మరణముపై విజయము కలుగును. నీవు రెండవ మరణమును జయింపగోరి, దేవునితో నిత్యము నివసింపగోరు చున్నావా? అట్లయితే నేడే ఆయనయందు జీవించుటకు నిర్ణయించు కొనుము. అప్పుడు నీ ఆత్మ నీతి విషయమై జీవము కలిగి యుండును.

—S. ప్రభుదాస్

---

# క్రీస్తు సంఘమును గూర్చిన సత్యములు

## (Facts about the Church of Christ)

1. క్రీస్తు సంఘము క్రీస్తుకే చెందును. నాకుగాని మరొకనికి గాని అది చెందదు.

2. బాధ్యతకలిగిన ప్రజలు క్రొత్త నిబంధనలో బయలుపరచ బడిన క్రీస్తు రక్షణ సంకల్పమునకు లోబడినప్పుడు క్రీస్తు సంఘసభ్యులగుదురు. ఈ సంకల్పములో విశ్వాసము, మారుమనస్సు, బాప్తిస్మము ఇమిడి యున్నవి (మార్కు 16:16, అపొ. కా. 2:38). రక్షింపబడిన వారు సంఘములో ప్రభువుచే చేర్చబడుదురు (అపొ. కా. 2:47). ప్రభువు సంఘములో ఎంతమంది సభ్యులున్నారో తెలిసికొనుట ఏ మానవునికి సాధ్యముకాదు.

3. సంఘమునకు శిరస్సయిన క్రీస్తుచే ప్రభువు సంఘము పాలింపబడును (కొలస్స 1:18). క్రీస్తు చిత్తములో యేమున్నదో దానినే సంఘము బోధించును. క్రీస్తు నడిపించు రీతిగ అది ఆరాధించును. మానవుడెవరు దానికి శిరస్సుగా లేడు.

4. ప్రభువు సంఘమున కొరకే ఒక నామకరణము ఈయబడ లేదు. క్రొత్త నిబంధన సంఘమును సూచించుటకు బైబిలులో దాని కొరకు వినియోగింపబడిన పదములను వాడవచ్చును.

5. క్రొత్త నిబంధనను బట్టి ప్రభువు సంఘము నడిపింపబడును. మానవ కల్పిత ప్రమాణ పుస్తకముల యొక్కయు, శాసన సభల యొక్కయు అవసరత దానికి లేదు.

6. ప్రభువు సంఘమునకు సాంఘిక, జాతీయ, లేక దేశీయ సరిహద్దులు ఏమియు లేవు. ప్రభువు సువార్త అందరికీ (మార్కు 16:15).

7. మంచి మనస్సాక్షి గల ప్రజలు రక్షకునికి లోబడి తన్ను
చిత్తమును ఆయన చిత్తమున కప్పగించి ఎక్కడ యుందురో అక్క
ప్రభువు సంఘముండును. క్రీస్తుయొక్క ఒకే శరీరమయిన సంఘ
మందు ఏకమై యుండుటకు అనేక మతశాఖలవారు వారి సంఘముల
పీడియున్నారు. క్రీస్తు శిష్యులందరు ఏకమై యుండులాగున క్రీ
నాయకత్వము క్రింద నమ్మకమైన క్రైస్తవులు పనిచేయుచున్నా
దేవుని వాక్యముపై ఆధారపడి ఐక్యత కలిగి యుండవలెనని, మా
వులు మతశాఖలలో గాక క్రైస్తవులై క్రీస్తు సంఘ సభ్యులై యుం
వలెనని అట్టి నమ్మకమైన క్రైస్తవులు విజ్ఞాపన చేయుచున్నారు.

---

రాజన్ ఎలక్ట్రిక్ ప్రెస్, కాకినాడ.

From
SATYA WAKKU
P.O. Box 80
KAKINADA - 533 001

BOOK-POST
Printed Book only

To
........................................
........................................
........................................